ఎంబీఏ వన్ టైం చాన్స్ పరీక్ష తేదీల మార్పు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 23: ఓయూ పరిధిలోని ఎంబీఏ వన్ టైం చాన్స్ సప్లిమెంటరీ పరీక్ష తేదీలను మార్చినట్టు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. ఎంబీఏ (సీబీసీఎస్, నాన్ సీబీసీఎస్) వన్‌టైం చాన్స్ అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్షలు డిసెంబర్ 11 నుంచి నిర్వహించనున్నట్టు గతంలో ప్రకటించామని, పరీక్షలను అదేరోజు నుంచి నిర్వహిస్తున్నప్పటికీ, తేదీలను మార్చినట్టు చెప్పారు.

ఎంపీఈడీ పరీక్ష తేదీల ఖరారు

మాస్టర్ ఆఫ్ ఫిజికల్ ఎడ్యుకేషన్ (ఎంపీఈడీ) పరీక్ష తేదీలను ఖరారు చేసినట్టు తెలిపారు. ఈ కోర్సు మూడో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను వచ్చే నెల 3వ తేదీ నుంచి నిర్వహించనున్నట్టు చెప్పారు.

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ పరీక్ష ఫీజు స్వీకరణ

బీఏ ఓరియంటల్ లాంగ్వేజెస్ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్టు తెలిపారు. ఈ కోర్సుల మొదటి, మూడు, అయిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్ష ఫీజును వచ్చే నెల 5వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. రూ.500 అపరాధ రుసుముతో 10వ తేదీ వరకు చెల్లించవచ్చన్నారు. పరీక్షలను వచ్చే నెలలోనే నిర్వహించనున్నట్టు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు.

ఎల్ ఎల్ ఎం జవాబు పత్రాల నకలుకు దరఖాస్తుల ఆహ్వానం

ఎల్ఎల్ఎం పరీక్షల జవాబు పత్రాల నకలు పొందేందుకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు. ఎల్ఎల్ఎం నాలుగో సెమిస్టర్ రెగ్యులర్, అన్ని సెమిస్టర్ల బ్యాక్‌లాగ్ పరీక్ష ఫలితాలను ఇప్పటికే విడుదల చేశామని చెప్పారు. జవాబు పత్రాల నకలు పొందేందుకు ఒక్కో పేపర్‌కు రూ.1,000 చొప్పున చెల్లించి వచ్చేనెల 23లోగా దరఖాస్తు చేసుకోవాలన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inను చూడాలన్నారు.

డీడీఎంఎస్ వొకేషనల్ కోర్సులకు దరఖాస్తుల ఆహ్వానం

దుర్గాబాయ్ దేశ్‌ముఖ్ మహిళా సభ వొకేషనల్ కోర్స్ సెంటర్‌లో పలు కోర్సులకు దరఖాస్తులను ఆహ్వానిస్తున్నట్టు అధికారులు ఒక ప్రకటనలో తెలిపారు. ఫార్మసీ అసిస్టెంట్, హెల్త్‌కేర్ మల్టీపర్పస్ వర్కర్ (నర్స్ కోర్స్), ఆపరేషన్ థియేటర్ టెక్నీషియన్, డయాలసిస్ అసిస్టెంట్, ప్రీ ప్రైమరీ టీచర్ ట్రైనింగ్ సర్టిఫికెట్ కోర్సుల్లో చేరేందుకు కనీస అర్హత 10వ తరగతి అని వివరించారు. రేడియోగ్రఫీ అసిస్టెంట్, రెస్పిరేటరీ థెరపీ, ఈసీజీ, మెడికల్ ల్యాబ్, కార్డియాలజీ, క్యాథ్‌ల్యాబ్, పర్‌ఫ్యుజన్ టెక్నీషియన్ల కోర్సుల్లో చేరేందుకు అర్హత ఇంటర్మీడియట్ అని చెప్పారు. అన్ని వయసుల వారు కోర్సుల్లో చేరేందుకు అర్హులని తెలిపారు. కోర్సుల్లో చేరేందుకు ఈనెల 30వ తేదీ ఆఖరు అని పేర్కొన్నారు. ఆసక్తి ఉన్న అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇతర వివరాలకు 83090 37134, 63058 95867 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.

సంక్షేమ పథకాలతో పేదలకు మేలు



లబ్ధిదారులకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్

చిక్కడపల్లి, నవంబర్ 23: ముషీరాబాద్ మండల కార్యాలయంలో శనివారం కల్యాణలక్ష్మి, షాదీముబారక్ చెక్కుల పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎమ్మెల్యే ముఠా గోపాల్, ఎంపీ అనిల్‌కుమార్‌యాదవ్‌తో కలిసి చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ముషీరాబాద్ మండల పరిధికి సంబంధించిన 135 షాదీముబారక్, 107 కల్యాణలక్ష్మి, అదేవిధంగా హిమాయత్‌నగర్ మండల కార్యాలయానికి సంబంధించిన 24 కల్యాణలక్ష్మి చెక్కులను లబ్ధిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గోపాల్ మాట్లాడుతూ నిరు పేదలకు ఈ పథకం ఎంతో ఉపయోగ పడుతుందని, దరఖాస్తు చేసుకున్న అర్హులందరికీ త్వరితగతిన చెక్కులు అందించే దిశగా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ముషీరాబాద్ తహసీల్దార్ రాణా ప్రతాప్‌సింగ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో కవాడిగూడ కార్పొరేటర్ రచనశ్రీ, ముషీరాబాద్ కార్పొరేటర్ సుప్రియ, రాంగనర్ కార్పొరేటర్ రవిచారి, బీఆర్ఎస్ నియోజకవర్గ డివిజన్ల అధ్యక్షులు శ్యామ్‌యాదవ్, శంకర్‌ముదిరాజ్, రాకేశ్‌కుమార్, వై.శ్రీనివాస్, శ్రీధర్‌రెడ్డి, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు ముఠా నరేశ్, నాయకులు గడ్డమీది శ్రీనివాస్, పెంటారెడ్డి, సాయి, శ్రీనివాస్ గుప్తా, పున్న సత్యనారాయణ, పాశం రవి, శివముదిరాజ్, ఎయిర్‌టెల్ రాజు, కాంగ్రెస్ నాయకులు బాబ్జీ, అభిషేక్ కెనెడీ, గుండు జగదీశ్‌బాబు పాల్గొన్నారు.

ఖబరస్థాన్ పనులు త్వరలోనే పూర్తి చేయిస్తా

బేగంపేట్, నవంబర్ 23: పెండింగ్‌లో ఉన్న ఖబరస్థాన్ పనులను వెంటనే పూర్తి చేసే విధంగా కృషి చేస్తానని ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ హామీ ఇచ్చారు. ఓల్డ్ కస్టమ్స్ బేగంపేట్ తహరిక్ ముస్లిం ఖబరస్థాన్ కమిటీ అధ్యక్షుడు సలీంఖాన్ ఆధ్వర్యంలో కమిటీ సభ్యులు శనివారం వెస్ట్ మారేడ్‌పల్లిలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిశారు. ఖబరస్థాన్ అభివృద్ధిలో పెండింగ్‌లో ఉన్న పనులు పూర్తి చేయాలని కోరారు. స్పందించిన ఎమ్మెల్యే త్వరలోనే పూర్తి చేస్తామని హామీ ఇచ్చారు.

టీటీడీ చైర్మన్‌గా ఇటీవలే బాధ్యతలు చేపట్టిన బీఆర్ నాయుడును అమీర్‌పేట్ ధరంకరం రోడ్డు వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధి కొత్తపల్లి మధుసూదన్‌రావు శనివారం కలిసి అభినందనలు తెలిపారు. టీడీడీ చైర్మన్‌ను కలిసిన వారిలో అమీర్‌పేట్ వార్డు కమిటీ మాజీ సభ్యురాలు విజయలక్ష్మి, మాచారావు తదితరులు ఉన్నారు.

– అమీర్‌పేట్, నవంబర్ 23

రాజకీయ సభలకు అనుమతివ్వొద్దు

ఓయూ వీసీకి వినతిపత్రం అందజేస్తున్న బీఆర్ఎస్వీ నాయకులు

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 23: ఓయూలో ఎలాంటి రాజకీయ సభలకు అనుమతి ఇవ్వకూడదని బీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్ డిమాండ్ చేశారు. ఓయూ వీసీ ప్రొఫెసర్ ఎం.కుమార్‌కు బీఆర్ఎస్వీ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ శాంతియుతంగా ఉన్న ఉస్మానియా యూనివర్సిటీలో రాజకీయ సభలు పెట్టి యూనివర్సిటీ ప్రతిష్టను దెబ్బతీసేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని మండిపడ్డారు. వివిధ పోటీపరీక్షలు జరిగే సమయంలో సభలతో విద్యార్థులు ఇబ్బంది పడుతారని అన్నారు. నూతన విద్యార్థులకు ఇంటర్నల్ పరీక్షలు సమీపిస్తున్నాయని, వర్సిటీ నిబంధనల మేరకు ఓయూలో రాజకీయ పార్టీల సభలకు అనుమతి లేదని గుర్తు చేశారు. అధికారులు నిబంధనల మేరకు వ్యవహరించి, వర్సిటీ స్వయం ప్రతిపత్తిని కాపాడాలని కోరారు. కార్యక్రమంలో బీఆర్ఎస్వీ నాయకులు జంగయ్య, మిథున్ ప్రసాద్, వేల్పు కొండ రామకృష్ణ, మహేశ్, ప్రశాంత్, వినోద్, నిఖిల్, సదానంద్, జాషువా, శివ తదితరులు పాల్గొన్నారు.

ఇచ్చిన హామీలను ప్రభుత్వం నెరవేర్చాలి

ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్‌కు వినతిపత్రం అందిస్తున్న ఆశ వర్కర్లు

బేగంపేట్, నవంబర్ 23: ఆశ వర్కర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలు వెంటనే అమలు చేయాలని సనత్‌నగర్ ఎమ్మెల్యే తలసాని శ్రీనివాస్‌యాదవ్ విజ్ఞప్తి చేశారు. ఆశ వర్కర్లకు ఇచ్చిన హామీలు అమలు చేసే విధంగా ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరుతూ శనివారం ఆశ వర్కర్లు మారేడ్‌పల్లిలోని క్యాంపు కార్యాలయంలో కలిసి వినతిపత్రం అందించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో అనేక హామీలను ఇచ్చిందని అధికారంలోకి వచ్చాక ఏడాది కావస్తున్నా హామీలు అమలు చేయడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్లు ఉమాదేవి, విజయలక్ష్మి, శశికళ, మానస, మమత తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి

బస్తీవాసులతో మాట్లాడుతున్న మెట్టుగూడ కార్పొరేటర్ సునీత

అడ్డగుట్ట, నవంబర్ 23: ప్రజా సమస్యల పరిష్కరానికి అన్నివిధాలుగా కృషి చేస్తున్నట్టు మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత అన్నారు. శనివారం డివిజన్ పరిధిలోని చిలకలగూడ కట్టమైసమ్మ ఆలయ సమీపంలోని బస్తీవాసులు విద్యుత్ స్తంభం షాక్ కొడుతుందని ఫోన్ ద్వారా కార్పొరేటర్‌కు సమాచారం అందించారు. వెంటనే అక్కడికి చేరుకున్న కార్పొరేటర్ సంబంధిత అధికారులను పిలిపించి సమస్యను పరిష్కరించారు. అదేవిధంగా స్థానికంగా నెలకొన్న సమస్యలపై ఆమె బస్తీవాసులతో చర్చించి వాటి పరిష్కారానికి సాధ్యమైనంత త్వరగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

వెనకబడిన తరగతుల అభ్యున్నతికి చర్యలు

అడ్డగుట్ట, నవంబర్ 23: హైదరాబాద్ కలెక్టరేట్‌లో తెలంగాణ వెనకబడిన తరగతుల కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన బహిరంగ విచారణ కార్యక్రమంలో మెట్టుగూడ కార్పొరేటర్ రాసూరి సునీత పాల్గొన్నారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్రంలో సామాజికంగా, విద్యాపరంగా, వెనకబడిన తరగతుల పరిస్థితులను తెలుసుకొని వారి అభ్యున్నతికి చర్యలు తీసుకోవడమే కమిషన్ ప్రధాన లక్ష్యమని ఆమె అన్నారు. వెనకబడిన తరగతుల స్థితిగతులను సమావేశం ద్వారా కమిషన్ దృష్టికి తీసుకెళ్లినట్టు ఈ సందర్భంగా ఆమె తెలిపారు.

తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం

పవర్‌బోర్ పనులను ప్రారంభించిన కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి

అడ్డగుట్ట, నవంబర్ 23: డివిజన్‌లో తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కరాన్ని చూపిస్తున్నట్టు అడ్డగుట్ట కార్పొరేటర్ లింగాని ప్రసన్నలక్ష్మి అన్నారు. శనివారం అడ్డగుట్ట ఏ సెక్షన్ గోకుల్ అపార్టుమెంటు వెనకభాగంలో పవర్‌బోర్ పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మాట్లాడుతూ సికింద్రాబాద్ ఎమ్మెల్యే పద్మారావు సహకారంతో డివిజన్‌లో అవసరమున్న ప్రాంతాల్లో పవర్‌బోర్ పనులను ప్రారంభిస్తున్నట్టు ఆమె తెలిపారు. మంచినీటి సమస్య తలెత్తకుండా చర్యలు తీసుకోవడమే తమ లక్ష్యమని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు లింగాని శ్రీనివాస్, సత్తయ్యగౌడ్, దాసరి శ్రీనివాస్, ఎల్లయ్య, అమర్ బాన్సోడే, దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరం

సనత్‌నగర్ డివిజన్ రవీంద్రనగర్ కాలనీ పార్కు కమ్యూనిటీ హాలులో శనివారం ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి (ఎర్రగడ్డ) ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం జరిగింది. కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు విజయ్ సింగ్, ప్రధాన కార్యదర్శి ఎన్వీ రమణారెడ్డి, కోశాధికారి పి.రామ్‌రెడ్డి సహకారంతో ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు కొనసాగిన ఈ శిబిరంలో కాలనీతో పాటు చుట్టుపక్కల కాలనీలు, బస్తీలకు చెందిన పలువురు వివిధ ఆరోగ్య సమస్యలకు సంబంధించి ఉచితంగా వైద్య పరీక్షలు చేయించుకుని, అవసరమైన మందులను పొందారు. ప్రభుత్వ ఆయుర్వేద ఆసుపత్రి (ఎర్రగడ్డ) సీఎంవో డాక్టర్ నిరంజని, ఎస్ఎంవో డాక్టర్ వాల్య, ఎంవో డాక్టర్ వసీం, హౌస్ సర్జన్లు డాక్టర్ హరీశ్, డాక్టర్ ఆకాంక్షలతో పాటు సుపత్రి సిబ్బంది విజయశ్రీ, రాకేశ్, ఈశ్వర్‌బాబు తమ సేవలందించారు.

– అమీర్‌పేట్, నవంబర్ 23

ఎన్‌సీసీ విద్యార్థుల అవగాహన ర్యాలీ

అంబేద్కర్ విగ్రహం వద్ద ఎన్‌సీసీ విద్యార్థులు

బన్సీలాల్‌పేట్, నవంబర్ 23: న్యూబోయిగూడలోని సెయింట్ ఫిలోమిన హైస్కూల్ వన్ తెలంగాణ బెటాలియన్ ఎన్‌సీసీ విద్యార్థులు శనివారం 'వ్యర్థాల నిర్వహణ'పై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా విద్యార్థుల ర్యాలీని పాఠశాల ప్రిన్సిపాల్ రెవరెండ్ తుమ్మ ఉదయ భాస్కర్‌రెడ్డి ప్రారంభించారు. ప్రకృతిని మనం దరం కాపాడుకోవాలని, భూమి, నీరు, వాయువులను కలుషితం చేయకూడని ప్రజలకు విద్యార్థులు వివరించారు. ఇండ్లలో, పనిచేసే చోట వ్యర్థాలను ఎక్కడపడితే అక్కడ వేయకూడదని వారు అన్నారు. ప్రకృతిని మనం కాపాడుకుంటే అది మనల్ని కాపాడుతుందని వివరించారు. అనంతరం సచివాలయ సమీపంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద నుంచి అమరజ్యోతి వరకు నినాదాలు చేస్తూ ర్యాలీ కొనసాగిందని ఎన్‌సీసీ ఆఫీసర్ దేవిక భవాని తెలిపారు.

ఆలయాల వద్ద జాగ్రత్తలు తీసుకోవాలి

సమావేశంలో మాట్లాడుతున్న నార్త్‌జోన్ డీసీపీ రష్మీ పెరుమాళ్

బొల్లారం, నవంబర్ 23: ఆలయాలు, ప్రార్థనా మందిరాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘటలను జరుగకుండా నిర్వాహకులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని నార్త్‌జోన్ డీసీపీ రష్మి పెరుమాళ్ అన్నారు. శనివారం బోయిన్‌పల్లి డైమండ్‌పాయింట్ గాయిత్రి గార్డెన్‌లో ఆలయాల్లో నేరాలు, అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని బోయిన్‌పల్లి సీఐ లక్ష్మినారాయణరెడ్డి, డీఐ సర్దార్ నాయక్, పలు పోలీస్ స్టేషన్ల సీఐలతో పాటు కంటోన్మెంట్‌లోని వివిధ ప్రాంతాల నిర్వాహకులతో సమావేశం నిర్వహించారు. డీసీపీ మాట్లాడుతూ మందిరాల పరిరక్షణకు ప్రజలు భాగస్వాములు కావాలన్నారు. గుడులు, ప్రార్థన మందిరాల్లో విధిగా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. అనుమానాస్పద వ్యక్తులు కనిపిస్తే పోలీసులకు సమాచారం అందించాలని కోరారు. బేగంపేట ఏసీపీ గోపాల్ కృష్ణమూర్తి, గోపాలపురం ఏసీపీ సుబ్బయ్య, తిరుమలగిరి ఏసీపీ రమేశ్, ఎస్సైలు, ఆలయాల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

లష్కర్‌లో నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

బేగంపేట్, నవంబర్ 23: విద్యుత్ లైన్లలో తలెత్తిన సాంకేతిక లోపాలు, ట్రిమ్మింగ్ కారణంగా నేడు (ఆదివారం) సికింద్రాబాద్ ప్యారడైజ్ ఏఈడీ పరిధిలో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేసి మరమ్మతు చేపడుతున్నట్టు ఎలక్ట్రిసిటీ అధికారులు తెలిపారు. పాటిగడ్డ, కిమ్స్ సబ్‌స్టేషన్ల పరిధిలో విద్యుత్ సరఫరాకు అంతరాయం విధిస్తున్నట్టు చెప్పారు. కిమ్స్ రోడ్డు ఫీడర్ పరిధిలోని ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు కిమ్స్ మెయిన్‌రోడ్డులో విద్యుత్ నిలిపివేస్తారు. అలాగే భరణి కాంప్లెక్స్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 12 నుంచి 2 గంటల వరకు భరణి కాంప్లెక్స్, సింధికాలనీ, అశోక బోపాల్ చాంబర్, సురభి కాంప్లెక్స్, అశోక బిల్డర్స్ ఏరియాల్లో విద్యుత్ అంతరాయం ఉంటుంది. క్రిష్ణనగర్ ఫీడర్ పరిధిలో మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 5 వరకు క్రిష్ణనగర్, బాపుబాగ్ గ్రీన్ గేట్, ప్రశాంత్ అపార్ట్‌మెంట్, హరినివాస్, హనుమాన్ టెంపుల్ ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్టు అధికారులు తెలిపారు.

విద్యార్థి అదృశ్యం

అమీర్‌పేట్, నవంబర్ 23: విద్యార్థి అదృశ్యమైన ఘటన సనత్‌నగర్ పీఎస్ పరిధిలో చోటు చేసుకుంది. ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసులు తెలిపిన వివరాలు.. సనత్‌నగర్ అశోక్‌కాలనీకి చెందిన సచిన్ కుమారుడు శ్రీధర్ (14) అశోక్‌కాలనీ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి చదువుతున్నాడు. శనివారం మధ్యాహ్నం ఇంటి నుంచి బయటకు వెళ్లిన శ్రీధర్ తిరిగి ఇల్లు చేరలేదు. దీంతో ఆందోళన చెందిన కుటుంబ సభ్యులు శ్రీధర్ ఆచూకీ కోసం చుట్టుపక్కల ప్రాంతాలు, బంధువుల వద్ద వాకబు చేసినా ఫలితం లేకపోవడంతో సనత్‌నగర్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు. వివరాలు తెలిస్తే 87126 63234కు సమాచారం అందించాలని కోరుతున్నారు.

చదువంటే శాస్త్రీయ విజ్ఞానం

సాంస్కృతిక కార్యక్రమాలను ప్రదర్శిస్తున్న విద్యార్థినులు

చిక్కడపల్లి, నవంబర్ 23: తెలంగాణ బాలోత్సవం కమిటీ ఆధ్వర్యంలో బాగ్‌లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో రెండు రోజుల పాటు నిర్వహించిన 4వ పిల్లల జాతర శనివారం ఘనంగా ముగిసింది. నగరంలోని వివిధ పాఠశాలల నుంచి వచ్చిన విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, కథా రచనల అంశాల్లో పోటీలు నిర్వహించారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు ఆకట్టుకున్నాయి. విజేతలకు బహుమతులు, సర్టిఫికెట్లు అందజేశారు. బాలోత్సవం కమిటీ అధ్యక్షుడు భూపతి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ చదువులంటే పాఠ్యపుస్తకాలే పరిమితంకాదని అదొక నిరంతర అధ్యయన ప్రక్రియ జ్ఞాన సమూపార్జనే లక్ష్యం కావాలన్నారు. కార్యక్రమంలో తెలంగాణ బాలోత్సవం కమిటీ సభ్యుడు కె.సుజావతి, బుచ్చిరెడ్డి, మమత, రూప రుక్మిణి, కె.శాంతారావు, వీఆర్ శర్మ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన అంతర్ పాఠశాలల క్రీడలు

సనత్‌నగర్ హిందూ పబ్లిక్ స్కూల్‌లో రెండు రోజుల పాటు నిర్వహించిన స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు కంజర్ల శంకర్‌యాదవ్ స్మారక అంతర్ పాఠశాలల క్రీడా పోటీలు జరిగాయి. నగరానికి చెందిన పలు పాఠశాలల జట్లు సత్తా చాటాయి. బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ పోటీల్లో నగరంలోని 18 పాఠశాలలకు చెందిన విద్యార్థులు పోటీ పడ్డారు. ఈ పోటీల్లో బాలుర బాస్కెట్‌బాల్ ట్రోఫీని హిందూ పబ్లిక్ స్కూల్, బాలికల ట్రోఫీని లిటిల్ స్కాలర్ స్కూల్ జట్లు సొంతం చేసుకున్నాయి. బాస్కెట్‌బాల్, టేబుల్ టెన్నిస్ విజేతలకు స్వామి వివేకానంద ఎడ్యుకేషనల్ ట్రస్ట్ ఛైర్మన్ బూర్గుల శ్యాంసుందర్‌గౌడ్, పాఠశాల ప్రిన్సిపాల్ రాధికతో కలిసి ట్రోఫీలను అందజేశారు.

– అమీర్‌పేట్, నవంబర్ 23

ఏఎంఎస్‌లో ఘనంగా ఫ్రెషర్స్ డే

ఉస్మానియా యూనివర్సిటీ, నవంబర్ 23: ఓయూ క్యాంపస్‌లోని ఆంధ్ర మహిళా సభ (ఏఎంఎస్) స్కూల్ ఆఫ్ ఇన్ఫర్మేటిక్స్ (ఏఎంఎస్ఎస్‌హోఐ) (ఎంబీఏ కళాశాల)లో ఫ్రెషర్స్ దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినులకు పాటలు, నృత్యాలు, క్విజ్ పోటీలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆటపాటలతో హోరెత్తించారు. సీనియర్, జూనియర్లందరూ కలిసి సాంస్కృతిక ప్రదర్శనలతో అలరించారు. వివిధ పోటీలతో పాటు తమ ప్రతిభ, సమయస్ఫూర్తి, భావ ప్రకటన సామర్థ్యం కొలమానంగా మిస్ ఏఎంఎస్ఎస్‌హోఐ ఫ్రెషర్‌గా ఏంజెల్ స్నేహ, రన్నరప్‌గా కె.హన్విత నిలిచారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ప్రొఫెసర్ కె.విజయలక్ష్మి, అధ్యాపకులు, సిబ్బంది పాల్గొన్నారు.

విజేతలకు బహుమతులు అందజేస్తున్న కళాశాల అధికారులు